విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 19, జనవరి 2025

కలెక్టర్‌కు ఘనస్వాగతం...

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం లత్తవరం గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి శనివారం గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌కు గ్రామ మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను సన్మానించారు. అనంతరం కలెక్టర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి గ్రామస్తులు సొంతంగా నిర్మించిన సోప్ పిట్స్‌ను పరిశీలించారు. అలాగే గ్రామ సచివాలయ ఆవరణలో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ సోప్ పిట్స్ పనులను ప్రారంభించారు. అనంతరం స్థానిక సచివాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని గ్రామస్తులు, అధికారుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటిదగ్గం, పని చేసే చోట శుభ్రత పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గోవిందప్ప, ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు, తాసిల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్, వీరితోపాటు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

20 నుంచి జీ తెలుగులో మంతెన సత్యనారాయణ రాజు ఆరోగ్యమే మహాయోగం

విశాలాంధ్ర/ కర్నూల్ : ఈనెల 20వ తేదీ నుంచి ప్రముఖ ఆరోగ్య సలహాదారులు మంతెన సత్యనారాయణ రాజు అందించే ఆరోగ్యమే మహాయోగం కార్యక్రమం జీ తెలుగులో పునః ప్రారంభిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోగ్య సలహాలు, సూచనలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకునే సమగ్ర సమాచారం అందించే కార్యక్రమంగా పేర్కొన్నారు. 1278 ఎపిసోడ్స్ సుదీర్ఘకాలంపాటు ప్రసారమైన ఆరోగ్యమే మహాయోగం అశేష ప్రేక్షకాదరణ అందుకుందన్నారు. మరింత సమగ్ర సమాచారం, సరికొత్త సందేహాలు, సలహాలతో ఆరోగ్యమే మహాయోగం కార్యక్రమం ఈనెల 20వ తేదీ నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు ఉదయం 8:30 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. కార్యక్రమానికి అన్నపూర్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించనుండగా ప్రముఖ ఆరోగ్య సలహాదారులు మంతెన సత్యనారాయణ రాజు ప్రేక్షకుల సమస్యలు, సందేహాలకు సరైన సలహాలు అందిస్తారన్నారు. సంపూర్ణ ఆరోగ్యకరమైన జీవితానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, శారీరక, మానసిక ఆరోగ్యానికి జీవన శైలిలో చేసుకోదగిన సూచనలు ఈ కార్యక్రమం ద్వారా పొందవచ్చన్నారు. జీ తెలుగు అందిస్తున్న ఆరోగ్యమే మహాయోగం కార్యక్రమాన్ని తప్పక చూడాలన్నారు.

స్మశాన వాటికలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండలోని వీరశైవుల రుద్రభూమిలో కంప చెట్లను తొలగించి, కాంపౌండ్, వాటర్ సిస్టం ట్యాంక్, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ వినోద్ కుమార్ కు వీరశైవ సంక్షేమ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. శనివారం ఉరవకొండలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన కలెక్టర్ ను నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సంఘంఅధ్యక్ష కార్యదర్శులు పాటిల్ నాగన్న గౌడ్, పాటిల్ నిరంజన్ గౌడ్, కోశాధికారి దేశాయ్ వీరేశ్ సీనియర్ నాయకులు రిటైడ్ ఆర్.డి.టి. మల్లి కార్జున, మోపిడి చంద్ర మౌళి, దేశాయ్ సురేష్,దేశాయ్ మహేష్,మేటి రవి,మేటి నాగరాజు, దేశాయ్ బండేష్,దేశాయ్ ఎర్రిస్వామి తదితరులు వినతి పత్రాన్ని అందజేశారు.

స్మశాన వాటికకు దారి ఏర్పాటు

విశాలాంధ్ర-గార్లదిన్నె : కల్లూరు(ఆర్ఎస్)లోని ముస్లిం సహోదరులు, "ముస్లిం స్మశాన వాటికకు దారి..లేక" ఎన్నో ఏళ్లుగా కష్టాలు పడుతున్నారు. వీరి ఇబ్బందులు చూడలేక, ఎలాగైనా ఈ సమస్యను పరిష్కరించాలనే పట్టుదలతో, అకుంఠితదీక్షతో పంచాయతీ వారు స్థానిక పారిశ్రామికవేత్తలతో స్థానిక రైతులతో మాట్లాడి, అందరి అంగీకారంతో... మెయిన్ రోడ్డు నుంచి ముస్లిం స్మశాన వాటికకు 15వ ఆర్థిక సంఘం కేంద్ర నిధులతో గ్రావెల్ (గరసు) వేసి, డోజర్‌తో చదును చేసి,రోలర్ తో ధంబస్ చేసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గత 40 ఏళ్ల నుంచి పరిష్కారం కానీ ప్రజా సమస్యను తీర్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

ఎల్సీడీసీపై ఎన్జీవోలకు అవగాహన

విశాలాంధ్ర-అనంతపురం : జిల్లా వైద్య శాఖ అధికారిని ఈ.బి. దేవి అధ్యక్షత ఎల్సిడిసి కార్యక్రమంపై ఎన్జీవోలకు శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలో ఇన్నర్ వీల్ అనే స్వచ్ఛంద సంస్థ చైర్మన్ జయంతి, శ్రీవల్లి కుష్టి వ్యాధిపై తాము చేస్తున్న కార్యక్రమాలను తెలియజేశారు. డా . అనుపమా జేమ్స్ జిల్లా కుష్టు, టీబి అధికారి జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు చేయాల్సిన పనులు గురించి ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరుగు ఎల్సిడిసి కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర విధులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుష్టు శాఖ సిబ్బంది, డిస్ట్రిక్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.గంగాధర్ రెడ్డి, డెమో త్యాగరాజు, పారామెడికల్ అధికారి నాగన్న, హెచ్ ఈఓ సత్యనారాయణ, డీపియంఓ రామదాసు పాల్గొన్నారు.

కుష్టువ్యాధిపై ఇంటింటి సర్వే

విశాలాంధ్ర-కూడేరు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టువ్యాధిపై జనవరి 20 తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఇంటింటా సర్వే చేపడుతున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు, స్పర్శలేని మచ్చలు, రాగి రంగు మచ్చలు లక్షణాలు వున్నా నిర్లక్ష్యం చేయకుండా సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ నిలేదా వైద్య సిబ్బందితో వైద్య సలహా తీసుకోవాలని సూచించారు. కుష్టు వ్యాధి మైకో బాక్టీరియం లేప్రే అను సూక్ష్మ క్రిమి వల్ల రావచ్చునని,కుష్టు వ్యాధి బహుళ ఔషాదం ద్వారా యండిటి నయం చేయవచ్చునని, పరీక్షలు, చికత్సలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పూర్తి ఉచితంగా అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ సురేంద్ర రెడ్డి,డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ టీ హెచ్ తిప్పేస్వామి, హెల్త్ సూపర్వైజర్, రవీంద్ర, వైద్య సిబ్బంది పాల్గొని ర్యాలీ నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : గూబనపల్లి గ్రామ సమీపంలో విజ్ఞాన జ్యోతి స్కూల్ మలుపు వద్ద శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురుగా వచ్చి ఢీకొని ఇద్దరు వ్యక్తులు కిందపడగా వెనుక వైపు నుండి వేగంగా వచ్చిన లారీ వారిపై ఎక్కి వెళ్లడంతో ఇద్దరు మృతి చెందనట్లుగా తెలుస్తోంది. ప్రమాదంలో మృతి చెందిన శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామానికి చెందిన ఫరూక్ (25), తాసిర్ (16)లను పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు, టిడిపి నాయకులు శనివారం ఉదయం ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులు ఓదార్చారు. వారికి పార్టీ తరఫున ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. వైసిపి నాయకులు తలారి రంగయ్య, ఉమామహేశ్వర్ నాయుడు, బోయ తిప్పేస్వామి మృతిని కుటుంబ సభ్యులకు కలిసి ధైర్యం నింపారు.

స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ లక్ష్యాన్ని నెరవేరుద్దాం

విశాలాంధ్ర-ఉరవకొండ: స్వచ్ఛ అనంతపురం జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడవ శనివారం జిల్లాలోని ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో కూడా స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రజాప్రతినిధులు తో కలిసి మనవహారం గా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఏప్రిల్ నాటికి చెత్త నుండి సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లను ప్రారంభించబోతున్నామని, ఇందులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. అలాగే జిల్లాలోని ఉద్యానవన పంటల సాగు చేసేటప్పుడు ప్యాకింగ్ ప్లాస్టిక్ పేపర్లను డంప్ చేయడం జరుగుతుందని, అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల్లో పనిచేసే చోట ఇంటిగ్రేటెడ్ హౌస్ హెల్త్ టాయిలెట్స్ ఇంటిగ్రేటెడ్ సేనిట్రీ కాంప్లెక్స్ ఉండేలా చూడాలని పేర్కొన్నారు. అనంతరం ఉరవకొండ తాసిల్దార్ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ పథకం క్రింద ఒక్కొక్కదానికి రూ. 72,629 వేల చొప్పున రూఫ్ రెయిన్ వాటర్ హెరోస్టింగ్ ట్యాంకును కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఉరవకొండ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. తాసిల్దార్ కార్యాలయంలోని వీఆర్వో ల గదిని పరిశీలించి కార్యాలయం శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో రూఫ్ రెయిన్ వాటర్ హెరోస్టింగ్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేశారు. టవర్ క్లాక్ సర్కిల్ నందు మానవహారం గా ఏర్పడి ప్రజా ప్రతినిధులు, పారిశుధ్య కార్మికులు, వైద్య సిబ్బంది, తో కలిసి కలెక్టర్ ప్రతిజ్ఞ చేశారు. పారిశుద్ధ్య కార్మికులతో సెల్ఫీలు దిగి, వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: పర్యావరణ పరిరక్షణలో సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించాలని బొమ్మనహాళ్ ఈఓపీఆర్డీ దాస్, వెలుగు ఎసి గోవింద ప్ప అన్నారు. శనివారం బొమ్మనహాళ్ మండలంలో స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో ర్యాలీ, మానవహారంగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాగం గా గ్రామాల్లో కూడా పరిశుభ్రతా కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు తదితర ప్రాంతాల్లో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం రామకృష్ణ, పిఆర్ జెఈ జగదీష్, సీసీలు గౌసిద్ధ, తిప్పయ్య, ఖాజన్న తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుఢ్య పరీక్షలు పారదర్శకంగా కొనసాగుతున్నాయి. స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో శనివారం ఉదయమే ప్రారంభమైన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుఢ్య పరీక్షలు సాయంత్రం వరకు కొనసాగాయి. ఎస్పీ జగదీష్ పర్యవేక్షణలో ఈపరీక్షలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ నియమ నిబంధనలకు అనుగుణంగా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎత్తు, ఛాతి కొలతలు అనంతరం 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్, జంప్ పరీక్షలలో పాల్గొన్న అభ్యర్థులు తమలోని ప్రతిభను నిరూపించుకున్నారు.

విశాలాంధ్ర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ..

విశాలాంధ్ర-గుత్తి : పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం ఆంగ్ల నూతన సంవత్సరం 2025 విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆ పార్టీ గుత్తి మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంకే చౌదరి, కోనంకి కృష్ణ, నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, నారాయణస్వామి, టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పేదలకు ఇంటి స్థలాల నిర్ణయంపై సీపిఐ హర్షం

స్టీల్ ప్లాంట్‌నుకు రూ.11,440 కేటాయించడం శుభపరిణామం

విశాలాంధ్ర-రాయదుర్గం అర్బన్ : ఇల్లు లేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇవ్వాలని రాష్ట్ర మంత్రివర్గంలో నిర్ణయించడం పట్ల సిపిఐ నియోజకవర్గ కర్యదర్శి నాగార్జున, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కోటేష్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సిపిఐ పార్టీ తరఫున అభినందనలు తెలిపారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాలు ముందు, తాసిల్దార్ కార్యాలయాల ముందు, కలెక్టరేట్ కార్యాలయాల ముందు నిరసనలు, ధర్నా కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల ఇల్లు ఇచ్చా మని ప్రకటించినా కనీసం 3 లక్షల మంది అరకొరగా తప్ప పూర్తిగా కట్టుకున్నపాపాన పోలేదన్నారు. అప్పటిప్రభుత్వం ఇచ్చిన ఒక సెంటు, ఒకటి నరసెంటు స్థలం ఎందుకూ పనికి రాకుండా ఇల్లు కట్టుకోలేక పోయారన్నారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గృహ నిర్మాణాన్ని 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని సిపిఐ పార్టీ కోరుతుందన్నారు. మూడు సంవత్సరాలుగా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయకూడ దని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు సిపిఐ పార్టీ చేపట్టిందని, అందుకు కేంద్ర ప్రభుత్వం స్పందించి ఉత్తమ సామర్థ్యంతో నడిపించేందుకు 11.440 కోట్ల ప్యాకేజీ ప్రకటించినందుకు హర్ష వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారంలో ప్రత్యక్షంగా 40 వేల మంది, పరోక్షంగా 60 వేల మంది, దాదాపు లక్ష కుటుంబాలు పైచిలుకు పనిచేస్తున్నా యన్నారు. ప్రధాని నిర్ణయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం ఇచ్చే ప్యాకేజీ శాశ్వత పరిష్కారం కాదు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించాలంటే సొంత గనుల కేటాయింపు, సేయిల్‌లో విలీనం చేపడితే బాగుంటుందన్నారు. కార్యక్రమం లో సీపీఐ నాయకులు తిప్పేస్వామి, పార్వతి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

త్రిలోక్ చంద్ జైన్ అత్యంత విలువలతో కూడిన వ్యాపారి...

సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం : అనంతపురం పట్టణానికి చెందిన త్రిలోక్ చంద్ జైన్ ప్రముఖ వస్త్ర వ్యాపారి శనివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ... మాజీ ఏఐ ఎస్ఎఫ్ నాయకులు వసంత్ జైన్ తండ్రి త్రిలోక్ చంద్ జైన్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన నివాసంలో పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగిందన్నారు. అత్యంత విలువలతో కూడిన వ్యాపారి అని పేర్కొన్నారు. అనేక ప్రాంతాలకు చెందిన సామాజిక కార్యకర్తలు, వివిధ ప్రజా సంఘాల నాయకులకు చేదోడు వాదోడుగా నిలిచే వారన్నారు. కోవిడ్ సమయంలో ప్రజలకు అనేక రకాల సేవలు అందించారన్నారు. ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని దేవుని ప్రార్థిస్తున్నాను అన్నారు.

కలెక్టరేట్‌ను పరిశుభ్రంగా ఉంచాలి : జేసీ

విశాలాంధ్ర-అనంతపురం: ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహణలో భాగంగా శనివారం కలెక్టరేట్‌లో "స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని చేపట్టారు. కలెక్టరేట్లోని రికార్డు రూములను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తనిఖీ చేసి, అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. మంచి ఆలోచనలు, ఆరోగ్యవంత మైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటిదగ్గర, పనిచేసే చోట శుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుకుందామంటూ కలెక్టరేట్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్‌లో భాగంగా కలెక్టరేట్‌ని శుభ్రం చేస్తున్నామన్నారు. కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్‌లలో, జిల్లా ట్రెజరీ కార్యాలయం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డిఎస్ఓ కార్యాలయం, తదితర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించా లన్నారు. ఉపయోగించని వాహనాలను డిస్పోస్ చేయా లన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఎ.మాలోల, డిపిఎం ఆనంద్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్‌లు యుగేశ్వరి దేవి, వసంతలత, రియాజుద్దీన్, ఏఓ అలెగ్జాండర్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు : ఏఎస్పీ

విశాలాంధ్ర-తాడిపత్రి: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని తాడిపత్రి సబ్ డివిజన్ ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి రౌడీ షీటర్లకు హెచ్చరించారు. శనివారం నూతనంగా తాడిపత్రి డివిజన్ ఏఎస్పిగా రోహిత్ కుమార్ చౌదరి బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో, మండలాలలో పట్టణాలలో ఉన్న ప్రజలు ఒకరికొకరు స్నేహభావంతో మెలగాలన్నారు. పొలం వద్ద, ఇంటి వద్ద, ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు క్షనిక ఆవేశానికి లోనై తగాదాలు ఏర్పరచుకొని తమ భవిష్యత్తును, విలువైన జీవితాన్ని వృధా చేసుకోవద్దన్నారు. ఏవైనా సమస్యలు వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. డివిజన్లోని ప్రజలందరూ సంతోషంగా జీవనం కొనసాగిస్తూ, తగాదాల జోలికి వెళ్లొద్దని ప్రజలకు సూచించారు.

తహసీల్దార్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్

విశాలాంధ్ర-గుత్తి : పట్టణం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు ఓబిలేసు ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివష్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఓబులేసు తమ సిబ్బందితో కలిసి చీపురు పట్టి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిఎస్‌డిడి సూర్యనారాయణ రెవిన్యూ సిబ్బంది, కార్యాలయ, రెవెన్యూ అధికారులు, పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్రా పాటించాలి

విశాలాంధ్ర-అనంతపురం: "స్వచ్ఛ ఆంధ్ర "ను ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని ఈబి దేవి. డియంహెచ్‌ఓ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా ఈబి దేవి జిల్లా కార్యాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించి విజయవంతం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యంగా మన చుట్టూ వున్న పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి రోజు కొంత సమయం కేటా ఇస్తామని మా తోటి వారికి స్వచ్ఛ ఆంధ్ర ప్రాముఖ్యతను వివరించి వారికీ అవగాహన కల్పిస్తానని, మన రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌గా మారడానికి కృషి చేస్తానని ప్రమాణం చేశారు. అనంతరం ఆవరణలోని ప్రాంతాన్ని సిబ్బందితో కలిసి డీయంహెచ్‌ఓ శుభ్రపరిచారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారులు డా.యుగంధర్, డా.అనుపమ జేమ్స్, డా.రవిశంకర్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డాగంగాధర్ రెడ్డి, కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, డెమో త్యాగరాజు, పియంఓ నాగన్న, పాల్గొన్నారు.

స్మశానం మంజూరు హర్షణీయం

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని భోగినేపల్లి గ్రామంలో నివసిస్తున్న ఎస్సీ కులస్థులు స్మశానవాటిక కోసం స్థలంలేక పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకురాగా మండలం రెవెన్యూ అధికారులతో చర్చించి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిలోనుంచి 01.08ఎకరాల ప్రభుత్వ భూమిని స్మశాన వాటిక కోసం మంజూరు చేయించారు. గ్రామ ఎస్సీ కులస్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

రాజకీయాల్లో మహనీయుడు ఎన్టీఆర్

ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్ : సినీ నటుడిగా, రాజకీయాల్లో ప్రజా నాయకుడిగా, తెలుగుదేశం పార్టీ సృష్టికర్తగా మహనీయుడుగా ప్రజల గుండెల్లో స్వర్గీయ తారక రామారావు చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకల్లో భాగంగా శాంతినగర్ వీరాంజనేయ స్వామి కళ్యాణ మంటపంలో యువ నాయకుడు కాలవ భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగారక్తదాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తారక రామారావు రాజకీయాల్లో ప్రవేశించినందుకు పేదలకు పుట్టెడు అన్నం, మహిళలకు ఆస్తిలో సమభాగం దొరికిందన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదవాడికి జనతా వస్త్రాలు, మరెన్నో బృహత్తర కార్యక్రమాలు నిర్వహించిన ఘనత స్వర్గీయ తారక రామారావుకు చెందుతుందన్నారు. ముఖ్యంగా రైతులకు 50 రూపాయలకే పంపు సెట్లకు విద్యుత్తును అందించారన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనలు, వినూత్న కార్యక్రమాలు ఎన్నో చేశారననీ కొనియాడారు. వర్ధంతి సందర్భంగా మేఘ రక్తదానం నిర్వహించామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ఎన్డీఏ ప్రభుత్వం కృషితో చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రగతి పరుగులు పెట్టిస్తున్నా డన్నారు.

ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి

విశాలాంధ్ర-శెట్టూరు : నిరంతరం పేదల అభ్యున్నతికి కృషి చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం శెట్టూరు మండల కేంద్రంలో ఆర్‌డిటి పాఠశాల ఆవరణలో గ్రామస్తులకు దోమతెరలు పంపిణీ చేశారు. తొలుత స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళ అనే నినాదంతో పేదవారు అభివృద్ధి చెందాలనే కాంక్షతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గురు ప్రసాద్, అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు కుబేర్ యాదవ్ పాల్గొన్నారు.



జెన్‌టీయూలో ఎన్టీఆర్ వర్ధంతిలో పాల్గొన్న అధికారులు

నార్పలలో ప్రారంభమైన జిల్లా ఇజితిమ

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలోని క్రాసింగ్ సమీపంలో శనివారం 12 సంవత్సరాల తర్వాత జిల్లా స్థాయి ఇస్తామా ప్రారంభమయ్యింది. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది ముస్లింలు తరలివచ్చారు. మత పెద్దలు ముఖ్యంగా ప్రపంచ శాంతి, నైతిక విలువలు, సహకారం, సోదర భావం, సమానత్వం, సౌభ్రాతృత్వం సన్మార్గం దుర్మార్గం తదితర అశాలపై బోధనలు చేశారు. ఆదివారం రాత్రి దువాతో ఇస్తామ ముగుస్తుంది. ఇస్తామా జరిగే పరిసరాల్లో రకరకాల దుకాణాలు హోటల్లు తినుబండారాల దుకాణాలు వెలిశాయి. డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.

వాహనం ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-శెట్టూరు: మండల పరిధిలో చెర్లోపల్లి గ్రామానికి చెందిన గొల్ల బాలప్ప (55) పొలం పనులకు వెళ్ళొస్తుండగా చెర్లోపల్లి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద గొల్ల బాలప్పను కళ్యాణదుర్గం నుండి అతివేగంగా వస్తున్న వాహనం ఢీకొట్టడంతో బాలప్ప అక్కడికక్కడే మృతి చెందాడు .ఎస్సై రాంభూపాల్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి అతని భార్య మల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

పంపు స్టోరేజ్ ప్రాజెక్టుపై గ్రామసభ

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని కమలపాడు, కుందనకోట గ్రామాల్లో శనివారం తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి పంపు స్టోరేజ్ ప్రాజెక్టు పై గ్రామసభ నిర్వహించారు. ప్రాజెక్ట్ పై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఈ సంస్థ ఏర్పాటు చేయనున్న పంపు స్టోరేజ్ ప్రాజెక్టుతో మీ గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతాయని, నాలుగేళ్ల పాటు గ్రామ ప్రజలందరికీ ఉపాధి కలుగుతుందన్నారు. భూముల కొనుగోలుపై గ్రామ ప్రజలు ముక్తకంఠంతో అభిప్రాయం తెలియజేశారు. జెన్కోడి ఈ ఆంజనేయులు, ఆర్ఐ పాల్గొన్నారు.

గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు

విశాలాంధ్ర-బెలుగుప్ప: శ్రీ ఆంజనేయ ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం, దుద్దేకుంట గ్రామము బెలుగుప్ప మండలంలో ఎలక్షన్ అధికారి, కళ్యాణదుర్గం మండల పశువైద్యులు డాక్టర్ పి మంజునాథ్ ఎన్నికలు నిర్వహించారు. సొసైటీ ప్రెసిడెంట్‌గా రమేష్, వైస్ ప్రెసిడెంట్‌గా లక్ష్మన్న ఎన్నికయ్యారు. ఐదుగురు బోర్డు మెంబర్లను ఎన్నుకోవడం జరిగింది అని ఎలక్షన్ అధికారి డాక్టర్ మంజునాథ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ పశువైద్యాధికారి బెలుగుప్ప మండలం, డాక్టర్ సూర్య నారాయణ రెడ్డి, పశువైద్యధికారి రాయదుర్గం హాజరయ్యారు.

సజావుగా నవోదయ పరీక్షలు

విశాలాంధ్ర-ఉరవకొండ: జవహర్ నవోదయ విద్యాలయాల్లో2025-26 సంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి సంబంధించి శనివారం నిర్వహించిన అర్హత పరీక్షకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. స్థానిక కరి బసవ స్వామి ప్రభుత్వ ఉన్నత హైస్కూల్లో అర్హత పరీక్షను అధికారులు నిర్వహించారు.

20 నుంచి అంకాళమ్మ, కుంటేమ్మ తిరునాళ్ల

విశాలాంధ్ర-పామిడి: పామిడి కొండూరు రోడ్డు లో వెలిసిన అంకాళమ్మ, కుంటేమ్మ 17వ వార్షిక తిరునాళ్ల ఈ నెల 20నుండీ మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు పూజారి నాగన్న,ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. 20వతేది ఉదయం 7.30కు అభిషేక పూజలు, మధ్యాహ్నం అన్నదానం, 3 గంటల నుండీ అమ్మవార్ల గ్రామోత్సవం, 21న ఉదయం విశేష అభిషేక పూజలు, అలంకరణ, రాతి దూలం ఎద్దులచే లాగు పోటీలు పాలపల్ల విభాగంలో నిర్వహిస్తారు. వాటికి వరుసగా 30,20,15,10,5,3 వేల రూపాయలు నగదు అందిస్తారు. 22న న్యూ కేటగిరీ ఎద్దుల పందెం నిర్వహిచి రూ.50,40,30,20,10, 5 వేలు ఇస్తారు

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 19, జనవరి 2025

ఎందుకు శాపం.. ఎవరిది ఈ పాపం..

- కన్నపేగుకు 14 ఏళ్ల నరకం
- అరగంట ఆదమరిస్తే పసి హృదయాల ఆర్తనాదాలు..
- మూర్ఛవ్యాధితో ఇద్దరు బిడ్డలు విలవిల
- మానవత్వం మరిచిన నాయకులు
- మెడికల్ సర్టిఫికెట్ చిత్తు కాగితమేనా

విశాలాంధ్ర–లేపాక్షి: ఎన్నో కళలు గన్న దంపతులకు సంతాన భాగ్యం ఎందుకు కల్పించాడో... ఎందుకు ఏడ్పిస్తున్నాడో ఆ భగవంతుడు తెలియని స్థితి. గత 14 ఏళ్లగా పుట్టిన బిడ్డలు కళ్లముందు దీనస్థితిలో ఆర్తనాదాలు చేస్తుంటే ఎందుకీ శాపం మా కేందుకు కర్మ అంటూ తల్లిదండ్రుల కన్నీరు పెడుతుంటే గ్రామస్తులు అయ్యో పాపం అంటున్నారు. కష్టమైతే కూలీకి పోలేని పరిస్తితి.. మరోదిక్కున ఎండకు ఎండాలి వానకు తడవాలి నీడలేని బతుకు.. మరణమే దిక్కుంటున్న ఓ దళిత కుటుంబం ఆవేదన. లేపాక్షి ఎస్సీ కాలనీకి చెందిన సూర్యప్రకాష్ ట్రాక్టర్ డ్రైవర్.. 17 ఏళ్ల క్రితం మంజుళ అనే మహిళతో వివాహం అయింది. రెండు సంవత్సరాల అనంతరం వీరికి మగబిడ్డ జన్మించారు. బాబుకు పుట్టుకతోనే మూర్ఛవ్యాధి, జెనిటిక్ వ్యాధితో బాధపడుతున్నాడు. రెండేళ్ల అనంతరం మరో కాన్పులో కూడా నరేంద్ర మగబిడ్డ జన్మించారు. అయితే అప్పటి నుండి ఇద్దరు బిడ్డలను కాపాడుకుంటూ వచ్చినా ఏళ్లు గడిచే కొద్దీ బతుకు భారమై బిక్కు బిక్కుమంటున్నారు. ఇద్దరు పిల్లలు ప్రతి అరగంటకో గంటకో మూర్ఛ వ్యాధి వస్తు పోతు వుండడంతో తల్లిదండ్రి ఇద్దరు కూడా వారి యోగ క్షేమమంలోనే నిమగ్నమై వుండాలి. అరగంట ఆదమరిస్తే ఆ పసిహృదయాల ఆర్తనాదం తల్లి కళ్లల్లో రక్తపు కన్నీళ్లులా వెలవెలాడుతున్నారు. ప్రభుత్వ పెన్షన్ కోసం ప్రతిసారి సదరం క్యాంపులు చుట్టూ తిరిగి వేల రూపాయలు అప్పులు చేసినా ఆ బిడ్డలకు పెన్షన్ అందలేదు. ప్రయత్నమ మార్గంలో రాష్ట్ర మెడికల్ బోర్డు ఆ పిల్లలను పరిశీలించి 90 శాతం అంగవైకల్యం తేల్చి దివ్యాంగుల సర్టిఫికెటు అందజేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏదో ఒక లొసుగుతో ఆ దరఖాస్తును నిబంధనల పేరుతో తిరస్కరిస్తున్నారు. కద్దర్ నాయకులు, ప్రజాప్రతినిధులకు కనీసం ఆ దళిత కుటుంబ కన్నీటి వేదన వారికి గుర్తుకు రాకపోవడం సిగ్గుచేటు. బాధ్యతగా వ్యవహరించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆ పిల్లలకు ప్రభుత్వ పెన్షన్ అందజేస్తే రెండుపూట్ల అన్నం పెట్టిన వారవుతారని వ్యక్తం చేస్తున్నారు.

పెన్షన్ ఇవ్వకపోతే ఆత్మహత్యే శరణ్యం

సూర్యప్రకాశ్, మంజుల .. కూలికి పోలేము కూడుతెచ్చి సాకలేము 14ఏళ్ల మా కన్నీళ్ల సంసారంలో ఆత్మహత్యే - శరణ్యంగా భావిస్తున్నాం. వందసార్లు శక్తిమించిన ప్రయత్నాలుచేశాం. అధికారులు, ప్రజాప్రతినిధులు గాని స్పందించక పోవడం మరోబాధకు తావిస్తున్నది. జిల్లా ఉన్నాధికారులు ప్రభుత్వం నుంచి వచ్చే పెన్షన్ను అందజేస్తే ఆకలి తీర్చుకుంటామని లేకపోతే ఆత్మహత్యే శరణ్యం అన్నారు...

అధికారులపై జాయింట్ కలెక్టర్ మండిపాటు

విశాలాంధ్ర–కొత్తచెరువు: కొత్త చెరువు గ్రామపంచాయతీలో వీధులు అపరిశుభ్రంగా ఉండటంతో అధికారులపై జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం దర్గా కాలనీ, సంత మార్కెట్, మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ నిర్వహించారు. వీధులలో ఎక్కడ పడితే అక్కడ చెత్త చెదారం మురుగు ఉండడంతో శుభ్రం చేయకుండా ఎందుకు ఉన్నారని అధికారులను ఆయన ప్రశ్నించారు. కొత్త చెరువు పంచాయతీ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్నా కూడా ఇక్కడ పారిశుద్ధ్యం పనులు నిర్వహించడంలో పంచాయతీ వారు నిర్లక్ష్యం చేస్తున్నారని, వీటిపై పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎప్పటికప్పుడు గ్రామంలో పర్యటించి పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు. మూడో సచివాలయం వద్ద చెత్త దిబ్బతో దుర్వాసన వస్తున్నందున ఇక్కడ ఎలా విధులు నిర్వహిస్తున్నారు అన్నారు. తడి చెత్త, పొడి చెత్తను, సేకరించి సేంద్రియ ఎరువును తయారుచేసి పంచాయతీలకు సంపద సృష్టించాలని సూచించారు. అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. చీపురుపట్టి ఆయన పారిశుధ్య పనులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాధా, ఎంపీడీవో నటరాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై ఉక్కుపాదం

విశాలాంధ్ర–ఓబుళదేవరచెరువు : అక్రమ మద్యం రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ, తదితర అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించినట్లు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఓడిసి పోలీస్ స్టేషన్ ను శనివారం నసిఐ నరేంద్రర రెడ్డి తనిఖీ చేశారు. ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పెరేడ్ నిర్వహించారు. పేరేడ్ సమయంలో సిబ్బంది ఫిట్నెస్ను, పనితీరును డీఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. మండలంలో ఎటువంటి చోరీలు జరుగకుండా ఎప్పటికప్పుడు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎస్ఐ మల్లికార్జున రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్రాముడు, జెమేదార్లు వెంకటేశ్వర్లు, రమణ, పోలీసులు లోకేష్, బాబ్జాన్, గోవర్ధన్ రెడ్డి, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతిపై విజిలెన్స్ విచారణ చేయాలి

విశాలాంధ్ర–కదిరి: అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి నిర్మల జ్యోతిని సస్పెండ్ చేయాలని ఏఐఎస్బి రాష్ట్ర ఉపాధ్యక్షులు పృథ్వీ, పిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతలయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యార్థి నాయకులు మాట్లాడుతూ సత్య సాయి జిల్లా పరిధిలోని సంక్షేమ వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న వార్డెన్‌ల నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతోందని అవినీతి బాగోతంపై ఇప్పటికే పత్రికల్లో వచ్చాయని, పక్క ఆధారాలు, ఫోన్ పే. ద్వారా జరిపిన ఆర్థిక లావాదేవీలు చూపుతున్న చర్యలు తీసుకోవడంలో ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బీసీ వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతిపై తక్షణమే విజిలెన్స్ విచారణ వేయాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేయకుండా అక్రమాలకు పాల్పడుతున్న డీడీపై సస్పెన్షన్ వేటు వేయాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకునే వరకు ఆందోళనలో దశలవారీగా కొనసాగిస్తామని విద్యార్థి సంఘ నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నందకిషోర్, మారుతి, మురళి, మనోజ్, చైతన్య,తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర–రొళ్ల: క్రీడలతోనే ప్రతి ఒక్కరూ మానసిక ఉల్లాసం పొందవచ్చని టీడీపీ మండల కన్వీనర్ దాసిరెడ్డి,కుంచిటిగా ఒక్కలిగా సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప తెదేపా మండల ప్రధాన కార్యదర్శి జి.కె ఈరన్న పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని గుడ్డగురికి పంచాయితీ గొట్టుగురికి గ్రామంలో జీకేజీ ప్రైమర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ తెదేపా పంచాయితీ యూనిట్ ఇంచార్జి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు గ్రామీణ స్థాయిలో క్రికెట్ పోటీల వల్ల ఆరోగ్యంతో జీవించవచ్చు న్నారు కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్, రామకృష్ణ, టీడీపీ మండల బిసిసెల్ అధ్యక్షులు దాసప్పపాళ్యం నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ హెూట్టెబెట్ట భరత్,ఎంపీటీసీ లింగరాజు, టీడీపీ యువ నాయుకులు యోగానంద్ డీలర్ మంజునాథ్ గంగాధర్, రవి కెంపరాజు,మున్నా పాల్గొన్నారు..

ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న మహనీయుడు ఎన్టీఆర్

విశాలాంధ్ర–పుట్టపర్తి: తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిన మహానాయకుడు నందమూరి తారకరామారావుఅని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ భాగంగా పరిశుభ్రత పై అవగాహన కల్పించి హనుమాన్ కూడలి నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎనుములపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల న్యూ ఇయర్ క్లీన్ స్టార్ థీమ్ పేరుతో ఈ కార్యక్రమం నిర్వహించామని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి, ఆర్డీవో సువర్ణ, కమిషనర్ ప్రహ్లాద, మాజీ మున్సిపల్ చైర్మన్ లు బీసీ గంగన్న, బెస్త చలపతి, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, నాయకులు మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయాలు సాధిస్తాం

విశాలాంధ్ర–ధర్మవరం: స్వర్గీయ నందమూరి తారకరామారావు స్ఫూర్తితోనే రాష్ట్రంలో మళ్లీ టీడీపీ జెండా ఎగురవేశామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం ధర్మవరం గాంధీనగర్‌లో ఉన్న టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత ప్రభుత్వాసుపత్రికి వెళ్లి రోగులకు పాలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగువారిని అణిచివేస్తూ ఢిల్లీ పాలన సాగుతున్న సమయంలో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9నెలల్లోనే అధికారంలోకి వచ్చి.. ఢిల్లీ పీఠాన్ని కదలించారన్నారు. ఆ రోజే తెలుగు వాడి సత్తా ఏంటన్నది దేశంలో అందరికీ తెలిసేలా చేశారన్నారు. సినిమాల్లోనే కాదు రాజకీయాల్లో కూడా అన్న ఎన్టీఆర్ అలుపెరగని యోధుడిలా ఎన్నో రికార్డ్స్ సృష్టించారన్నారు.

యుగపురుషుడు ఎన్టీఆర్

విశాలాంధ్ర–రామగిరి: టీడీపీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు మహానేత ఎన్. టి.ఆర్ పేరు తెలుగుజాతి ఉన్నంత వరకు చిరస్థాయిగా ఉంటుందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరిలోని టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతిని సందర్భంగా ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో వైద్య చికిత్స పొందుతున్న వారికి పాలు, బ్రెడ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని, చికిత్సల గురించి ఆరా తీశారు. నేడు మా కుటుంబం ఈ స్థాయిలో ఉందంటే నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబే కారణం అన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎన్టీఆర్ విగ్రహాలను వచ్చే వర్ధంతిలోపు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

నిరుపేదల ఆరాధ్యుడు ఎన్టీఆర్

విశాలాంధ్ర–కదిరి: నిరుపేదల ఆరాధ్యుడు, తెలుగు వారి గుండెల్లో ఎన్నటికీ చెదరని జ్ఞాపకమే మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ (29వ వర్ధంతి) విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పివిఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది,నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన, స్త్రీలకు సాధకారతనిచ్చిన సంస్కర్త నందమూరి తారక రామారావు అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం పని చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిబండలో..

నంబులపూలకుంటలో..

బుక్కపట్నంలో..

రొళ్లలో..

పెనుగొండలో నివాళులర్పిస్తున్న నాయకులు

ఎల్ఐసి జాతీయకరణ లక్ష్యాలను కొనసాగించాలి

విశాలాంధ్ర–కదిరి టౌన్: ఎల్ఐసి జాతీయకరణ లక్ష్యాలను కొనసాగించే చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కదిరి బ్రాంచ్ అధ్యక్షులు షఫీవుల్ల ఉమ్మడి అనంతపూర్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ఒక పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. జనవరి 19న ఎల్ఐసి జాతీయకరణ జరిగి 69 సంవత్సరాలు పూర్తవుతుందని గుర్తు చేశారు. 245 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల మోసాల నుంచి ప్రజలను కాపాడేందుకే వాటి స్థానంలో ఒక ప్రభుత్వ రంగ సంస్థగా ఎల్ఐసి ని ఏర్పాటు చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ ఎల్ఐసి ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత కేంద్రంలోని ప్రభుత్వంపై ఉందని అన్నారు. గత 69 ఏళ్లుగా ప్రజల సొమ్ము,ప్రజా సంక్షేమానికి అనే నినాదంతో ఎల్ ఐ సి సంస్థ,దేశ ఆర్థిక వ్యవస్థ లో 51 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టిందని,అనుక్షణం దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం అహరహం పనిచేస్తోందన్నారు. ఆరోగ్యం, బీమా ప్రతి భారతీయుడికి కనీస అవసరాలని హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీ భారాన్ని పూర్తిగా తొలగించాలని అన్నారు. ఎల్ఐసి సంస్థకు వెన్నెముకలుగా ఉన్న 14 లక్షల మంది ఏజెంట్ల న్యాయమైన సమస్యలపై వారి సంఘాలతో చర్చించి పరిష్కరించాలని వారు కోరారు. దేశవ్యాప్తంగా సిబ్బంది తగ్గిపోవడంతో పని భారం పెరిగిందని, తక్షణం క్లరికల్, సబ్ స్టాఫ్ రిక్రూట్మెంట్ చేపట్టాలని కోరారు. జనవరి 20 బిగ్ బిజినెస్ డే పిలుపును జయప్రదం చేయాలని వారు కోరారు. అనేక ఆకర్షణీయమైన నూతన పాలసీలు అందుబాటులో ఉన్నాయని తద్వారా తమ కుటుంబాలకు బీమా రక్షణ ,దేశ ఆర్థిక వ్యవస్థకు స్వావలంబన కల్పించాలని కోరారు.

స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్‌లో పాల్గొన్న ఎంపీ

విశాలాంధ్ర–పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో శనివారం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఎంపీ బికె పార్థసారధి పాల్గొన్నారు. మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకుందాం, రోడ్డుపైన అనవసరంగా చెత్త వేసి మన ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ సతీష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అమరాపురంలో ర్యాలీ...

విశాలాంధ్ర–అమరాపురం : మండల కేంద్రమైన అమరాపురంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ వికాస్ కార్యక్రమంపై శనివారం పెనుకొండ ఆర్డీవో ఆనందకుమార్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు,నాయకులు అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ప్రజల్లో విస్తృతంగా ఆరోగ్యం పై మరియు పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఆర్డీవో డిప్యూటీ సీఈవోలు కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఈరన్న ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం చేశారు.

విశాలాంధ్ర–నంబులపూలకుంట: మండల వ్యాప్తంగా ఉన్న 14 పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల విస్తరణ అధికారి మాధవ రెడ్డి తెలిపారు. శనివారం మండల తహసీల్దార్ దేవేంద్ర నాయక్ తో కలిసి మండల కేంద్రంలో క్లాప్ మిత్రాల ద్వారా వీధులలో ఉన్న చెత్తను శుభ్రం చేయించారు. అక్కడక్కడ ఉన్న చెత్త దిబ్బలు తొలగించి మొక్కలు నాటారు.

పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర–బుక్కపట్నం: సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల బకాయిలు వెంటనే చెల్లించాలని ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ కార్యదర్శి డిమాండ్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలైన టీచ్ టూల్, ఎఫ్ఎల్ఎన్ లీడర్షిప్ ట్రైనింగ్ బకాయిలు ఇంతవరకు చెల్లించలేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రాన్ని సర్వశిక్ష అభియాన్ సూపర్డెంట్ జగదీష్ అందజేశారు. కార్యక్రమంలో ఎస్టియు మండల అధ్యక్షుడు శంకర్ నారాయణ, నాయకులు రామాంజనేయులు, వర్మ పాల్గొన్నారు.

10 మంది పేకాటరాయుళ్లపై కేసు నమోదు

విశాలాంధ్ర–అమరాపురం: కె,శివరంపంచాయతీ కె.గొల్లహట్టి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న పది మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 20400 రూపాయల నగదు, 52 పేక ముక్కలను పోలీస్ ప్రెస్సింగ్ ద్వారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు మడకశిర రూరల్ సీఐ రాజ్ కుమార్ తెలిపారు. పేకాట మట్కా గ్యాంబ్లింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఏఎస్‌ఐలు రామాంజనేయులు పాల్గొన్నారు.

సజావుగా నవోదయ ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో, సంజయ్ నగర్‌లోని బిఎస్ఆర్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం నవోదయ ప్రవేశ పరీక్షలు సజావుగా డీఈవో కృష్ణప్ప తెలిపారు. రెండు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశామని చెప్పారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 240 మందికి 189 హాజరు కాగా, బిఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో 163 మందికి గాను 117 మంది హాజరు అయ్యారని చెప్పారు. 306 మంది పరీక్షలను రాయగా 76 శాతం నమోదైందన్నారు. పరీక్షా ఫలితాలు రెండు నెలలు తర్వాత వెలువడుతాయని వెల్లడించారు. కార్యక్రమంలో పరీక్ష చీఫ్‌లు శైలజ, రాంప్రసాద్, సీఎల్వోలు నర్సింగా రాజు, అనంత పద్మనాభం లు పాల్గొన్నారు.

సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర–ధర్మవరం: చింతలపల్లి పంచాయతీ నందు తిక్కయ్య స్వామి గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం వసంతపురం గ్రామంలో సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవంఅయ్యాయని శనివారం ఎన్నికల అధికారి డాక్టర్ స్వర్ణలత తెలిపారు. అధ్యక్షులుగా పి.మల్లికా ర్జున, ఉపాధ్యక్షులుగా ఎస్.మునెప్ప (కాటమయ్య), డైరెక్టర్లు గా బి.నారాయణస్వామి, బి.పెద్ద కాటమయ్య, టి. నరసిం హులు, పి.నరసింహులు, ఎస్.చిన్న కాటమయ్య ఎన్ను కున్నట్లు చెప్పారు. ఎన్నికైన వారు మాట్లాడుతూ గొర్రెల పెంపకం అభివృద్ధికి సహకారాలు అందిస్తామని తెలిపారు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని సాయి నగర్‌లో గల వందన హాస్పిటల్‌లో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరమునకు విశేష స్పందన లభించిందని స్పందన హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు. కిమ్స్ సవేరా హాస్పిటల్, ధర్మవరం స్పందన హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం గుండె వైద్య నిపుణులు డాక్టర్ సందీప్ 130 మందికి వైద్య చికిత్సలను అందజేసి, గుండె నొప్పి/ ఛాతి నొప్పి, గుండె దడ ,ఆయాసం ,కళ్ళు తిరగడం,గుండెలో మంట కలగడం, ఛాతిలో బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి, లేచి కూర్చోవడం, కాలు వాపు రావడం, చెమటలు పట్టడం లాంటి సమస్యలతో బాధపడుతున్న రోగులందరికీ కూడా వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్య సూత్రాలను వివరించారు. జిఆర్‌పి ఎస్/బిపి/ఈసీజీ/ 2డి ఎకో ఉచితంగా చేశారు. కార్యక్రమంలో సవేరా హాస్పిటల్ మేనేజర్ షేక్షావలి, స్పందన హాస్పిటల్ సిబ్బంది బాబావలి, దిల్దార్ పాల్గొన్నారు.

రైల్వే ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర–ధర్మవరం: రైల్వే ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని రైల్వే స్టేషన్ మాస్టర్ చెల్లా నరసింహనాయుడు సిబ్బందిని ఆదేశించారు. శనివారం రైల్వే వినియోగదారుల సలహా సంఘం సర్వసభ్య సమా వేశాన్ని స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో స్టేషన్ మేనేజర్ చల్లా నరసింహనాయుడు ఆధ్వర్యంలో సలహా సభ్యులు కాశీ విశ్వనాథ్, కోటి వెంకటేష్, కమర్షియల్ ఇన్స్పెక్టర్ గోనుగుంట్ల సూర్యనారాయణ ముఖ్య ఆరోగ్య పర్యవేక్షకుడు దామోదర మూర్తి, ఎలక్ట్రికల్ ఇంజనీర్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ రైల్వే పోలీస్ యాదయ్య, వర్క్స్ ఇంజనీర్ ఉమేష్, చీఫ్ టికెట్ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా సమక్షంలో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం చల్లా నరసింహనాయుడు మాట్లాడుతూ ప్లాట్‌ఫామ్‌లో తాగునీటి సౌకర్యం, లిఫ్ట్, ఎస్కలేటర్ సౌకర్యం , నాలుగు, ఐదు కదిరి, తిరుపతికి వెళ్ళు ప్లాట్ఫారం లైన్లో బుకింగ్ కౌంటర్ గాని ఏటీఎం ఏజెంటును గానీ, ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అన్నారు.

వయోవృద్ధుల పోషణపై అవగాహన

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మహేష్ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారు తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంరక్షణ నియమావళి-2011పై అవగాహన సదస్సును డివిజనల్ పరిధిలోని తాసిల్దార్లకు, ఎంపీడీవోలకు, ఎంఈఓలకు, సబ్ ఇన్‌స్పెక్టర్లకు నిర్వహించారు. సమావేశంలో మాట్లాడిన వారి అనుమానాలు నివృత్తి చేశారు. పోతుకుంట గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఆర్డీఓ మహేష్ ప్రారంభించారు. ర్యాలీ చేపట్టారు. ఆర్డీఓ మాట్లాడుతూ ప్రజలు అధికారులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను నిర్మూలించి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో డివిజనల్ అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపిక ...

విశాలాంధ్ర–ధర్మవరం: జాతీయస్థాయి సబ్ జూనియర్ జూడో పోటీలకు మండలంలోని చిగిచెర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని శనివారం హెడ్మాస్టర్ తిమ్మారెడ్డి, పిడి.ప్రతాపరెడ్డి తెలిపారు. డిసెంబర్ 27 వ తేది నుండి 29 వ తేది వరకు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఎంపిక పోటీలలో జయశ్రీ 36 కేజీల విభగంలో కావ్యశ్రీ 57 కేజీల విభగంలో యశస్విని, 52 కేజీల విభగంలో యశ్వంత్, 40 కేజీల విభాగంలో విక్రాంత్, 45 కేజీల విభాగంలో అఫ్జల్ మెహరాజ్, 50 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించారన్నారు. ఈనెల 18వ తేదీ నుంచి 21 వరకు మహారాష్ట్రలోని పూణేలో జరిగే జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపికయ్యారన్నారు. క్రీడాకారులను పాఠశాల హెడ్ మాస్టర్ తిమ్మారెడ్డి, పీఈటీ ప్రతాపరెడ్డి, అభినందించారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 19, జనవరి 2025

మన ఇల్లు, వీధి నుంచే స్వచ్ఛత ప్రారంభం కావాలి

-రామగిరిలో స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివస్‌లో ఎమ్మెల్యే సునీత

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా స్వచ్ఛ ఏపీని చూడాలంటే ముందు మన ఇల్లు, వీధి నుంచే పరిశుభ్రత ప్రారంభం కావాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివాస్-2025 అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ఆమె పలు కాలనీల్లో పరిశుభ్రతా పనులు చేపట్టారు. ముందుగా అందరితో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. స్వయంగా చీపుర్లు పట్టి రోడ్లు ఊడ్చారు. అనంతరం చెత్త తరలించే వాహనాన్ని వీధుల్లో తిప్పారు. రామగిరిలో పారిశుద్ధ్య సేవలందిస్తున్న మహిళా కార్మికులకు ఆమె చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మొదటి నుంచి రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలన్న ఉద్దేశ్యంతో పని చేస్తున్నారన్నారు. ఇందులో ముఖ్యంగా పరిశుభ్రత విషయంలో కూడా ఏపీ ముందుండాలన్నది ఆయన తపన అన్నారు. ఇది కేవలం సీఎం, ఎమ్మెల్యేలు, అధికారులు అనుకుంటే సాధ్యం కాదని, ప్రజలు పరిశుభ్రత విషయంలో సహకరించాలన్నారు. చిన్న మారు మూల పల్లె అయినా.. మహా నగరమైనా సరే మన ఇల్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటేనే ఇది సాధ్యమవుతుందన్నారు. ఎక్కడబడితే అక్కడ చెత్త వేయడం, ఉమ్మడం, టాయిలెట్స్ లో నీరు రోడ్డుపై వచ్చేలా చేయడం వంటివే అపరిశుభ్రతకు ప్రాధానమైన కారణాలన్నారు. ఇలాంటి వాటిని నియంత్రిస్తూ.. వారంలో ఒక రోజు కచ్చితంగా పరిసరాల శుభ్రత వైపు చూడాలన్నారు. ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు

టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు అండగా పరిటాల సునీత... రామగిరి మండలంలో ఇటీవల చనిపోయిన టీడీపీ కార్యకర్త కుటుంబంతో పాటు వివిధ జబ్బులతో బాధపడుతున్న కార్యకర్తల కుటుంబాలకు ఎమ్మెల్యే పరిటాల సునీత అండగా నిలిచారు. వారి ఇళ్లకు నేరుగా వెళ్లి పరామర్శించారు. రామగిరి మండలం కేంద్రానికి చెందిన టీడీపీ నాయకుడు ఎట్టి పెద్దన్న గత నెలలో మరణించగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి రూ. 10వేలు ఆర్థిక సాయం చేసి.. ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన తలారి తిరుపాలు ఇంటికి వెళ్లి రూ. 20వేలు ఆర్థిక సహాయం చేయడంతో పాటు పెరాలసిస్ తో బాధపడుతున్న అయన భార్యను పరామర్శించారు. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలని ఎలాంటి అవసరం ఉన్నా సంప్రదించాలని సూచించారు.

రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు స్వచ్ఛత వైపు నడిపిస్తున్నారు

పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛత వైపు నడిపించేలా అడుగులు వేస్తున్నారని.. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని హిందూ స్మశానవాటిక సమీపంలో పార్క్ ఏర్పాటు ప్రాంతంలో ఆంధ్రా-స్వచ్ఛ దివాస్-2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్, మున్సిపల్ అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. హిందూ స్మశానవాటిక సమీపంలో కొత్తగా పార్కు ఏర్పాటు చేపట్టిన స్థలంలో ముళ్ల కంపలు, చెత్తా చెదారాన్ని శుభ్రం చేశారు. శ్రీరామ్ స్వయంగా ఈ పనుల్లో భాగస్వామ్య మయ్యారు. అనంతరం మొక్కలు నాటి నీరు పోశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో దెబ్బతిందని.. స్వచ్ఛత విషయాన్ని గాలికొదిలేశారన్నారు. ఎంత సేపు స్వార్థ రాజకీయాలే కనిపించాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ వైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్యం విషయంపై కూడా దృష్టి సారించారన్నారు. ఎక్కడా అపరిశుభ్రత లేకుండా దేశంలో స్వచ్ఛ రాష్ట్రాల్లో ఏపీని ముందు వరుసలో నిలిపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇవన్నీ సాధ్యం కావాలంటే ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం అన్నారు. ముందుగా మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే.. రాష్ట్రం స్వచ్ఛత వైపు నడుస్తుందని అభిప్రాయ పడ్డారు. ఇక నుంచి ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ఉంటుందని ప్రజలంతా ఇందులో పాల్గొనాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి ..

విశాలాంధ్ర-కదిరి: నియోజకవ్యాప్తంగా ఖాళీగానున్న అంగన్వాడీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని సిడి పిఓ రాధిక తెలిపారు. మినీ అంగన్వాడి కార్యకర్త-1, అంగన్వాడి సహాయకులు 5ఖాళీగా ఉన్నాయని తెలిపారు.ఎన్ పి కుంట మండలం ధనియాని చెరువు హరిజనవాడ (ఎస్సి) మినీ అంగన్వాడి కార్యకర్త 1, అంగన్వాడీ సహాయకురాలు ఎన్‌పి కుంట మండలం తిమ్మమ్మమర్రి మాను (బీసీ-బి) తలుపుల మండలం కొవ్వూరువాండ్ల పల్లి (బీసీ -బి), కదిరి అర్బన్‌లో జామియా మసీద్ (ఎస్సీ) కదిరి రూరల్ మాచిరెడ్డిపల్లి (ఓసి), మల్లయ్యగారి పల్లి (ఓసి) ప్రకారం రిజర్వేషన్లు ఉన్నాయన్నారు. పదవ తరగతి పాసై, 35 ఏళ్ల లోపు వారు అర్హులన్నారు.

పేదల సంక్షేమమే ఎన్టీఆర్ ధ్యేయం

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

విశాలాంధ్ర-కొత్తచెరువు: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు, పనిచేశారని ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తెలిపారు. కొత్త చెరువులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయన 29వ వర్ధంతి వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి గజమాలలు వేసి నివాళులర్పించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు దుప్పట్లను పంపిణీ చేశారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా పనిచేశారు అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ బీసీ గంగన్న ,బెస్త చలపతి, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు మాణిక్యం బాబా పాల్గొన్నారు.

ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర -అగళి : ఇకపై ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపడతామని ఎంపిడిఓ యాదవేంద్ర తెలిపారు. శనివారం మండలకేంద్రంలో మండల టిడిపి నాయకులు అధికారులతో వీధుల గుండా అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా జడ్పీటీసీ ఉమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టారని ప్రతి ఒక్కరూ నడుం బిగించి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ గా మార్చడానికి కృషి చేయాలన్నారు. జడ్పీటీసీ ఉమేష్ ఈఓఆర్‌డి పద్మ కన్వీనర్ కుమార్ స్వామి జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్ మండల ప్రధాన కార్యదర్శి జయప్ప మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ మాజీ ఎంపీపీ నరసింహప్ప పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి.

విశాలాంధ్ర-పుట్టపర్తి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరి చేరమని జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్ పేర్కొన్నారు. శనివారం బస్టాండ్ ఆవరణంలో ప్రజా రవాణా అధికారులు, కార్మికులతో కలిసి చీపురు చేత పట్టుకొని బస్టాండ్ పరిసరాలు శుభ్రం చేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్లే కోవిడ్ వంటి భయంకరమైన వైరస్‌తో పోరాడి భారతదేశ విజయం సాధించగలిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హరిత, ప్రజా రవాణా సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

స్వచ్ఛ శెట్టూరు మండలంగా తీర్చిదిద్దుదాం

విశాలాంధ్ర-శెట్టూరు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ,మండల పరిషత్ కార్యాలయం , విద్యుత్ సబ్ స్టేషన్ నందు స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల్ స్పెషల్ ఆఫీసర్ సురేష్ కుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో రఘు రామారావు హాజరయ్యారు వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్‌గా పరిసరాలు పరిశుభ్రం ఉంచుకోవాలని కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరి బాధ్యతగా నిర్వహించాలని ప్రజాప్రతినిధులతో కలిసి మనవహారం గా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీధర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రాదమ్మ, అర్దబ్ల్యూసీ ఏఈ సురేంద్ర ప్రసాద్, సర్పంచ్ కుమార్, గురు ప్రసాద్, కుబేర్ యాదవ్, ఈసీ వెంకటరమణ, టెక్నికల్ అసిస్టెంట్ ఈశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, గ్రామ సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-గుడిబండ: స్థానిక ఎంజెపి బాలికల కళాశాల ఆధ్వర్యంలో స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ మనం పని చేసే ప్రదేశం మనం నివశిస్తున్న ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శివలింగప్ప లలిత.సందాన్.రవి అధ్యాపకుల బృందం పాల్గొన్నారు.

యాడికిలో స్వచ్ఛంద స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-యాడికి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణ మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణము స్వచ్ఛంద సత్య దివాస్ శనివారం కార్యక్రమంలో భాగంగా కోన రోడ్డు కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ దివాస్ నిర్వహించబడును అధికారులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీర రాజు, ఏవో నాగేశ్వర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ లోకేష్ పంచాయతీ అధికారి శ్రీనివాసులు, సచివాలయ కార్యదర్శి రామ్ సతీష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

విశాలాంధ్ర-రాప్తాడు: మండలాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. ప్రజలు, సిబ్బంది భాగస్వామ్యంతోనే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ విజయవంతం అవుతుందన్నారు.. ఈసందర్భంగా తహశీల్దార్ పి.విజయకుమారి, మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనా, సర్పంచు సాకే తిరుపాలుతో కలిసి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అపరిశుభ్రతను తొలగించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ చెత్తకుప్పల తొలగింపు, తాగునీటి వసతి, క్లోరినేషన్, మురుగు కాలువలు శుభ్రం చేయడం, దోమలు నివారించడానికి చర్యలు చేపట్టడం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ ఆనంద్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్, ఎంపీటీసీలు జాఫర్, రవి, నాయకులు సాకే జయరాముడు, మూలింటి బీరన్న, రాజులింగం, గేట్ సత్తి, పాలచెర్ల ముత్యాలు, తలారి శివ పాల్గొన్నారు.

న్యాయసేవ సంస్థ ఆధ్వర్యంలో హెల్మెట్ వితరణ

విశాలాంధ్ర-అనంతపురం: రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు శనివారం మొదటి అదనపు జిల్లా జడ్జి సత్యవాణి ఆధ్వర్యంలో శిరస్త్రాణం /హెల్మెట్స్ ను కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ ఎస్. సెంథిల్ గణేష్ న్యూ టౌన్ బ్రాంచ్, అనంతపూర్ వారిచే ఇది వరకే బ్యాంకు వారు గుర్తించిన లబ్దిదారులకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నందు ఉచితముగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.శివప్రసాద్ యాదవ్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి వీర్రాజు, ట్రాఫిక్ సిఐ, బ్యాంకు చీఫ్ మేనేజర్ ఎస్.. సెంథిల్ గణేష్, సీనియర్ మేనేజర్ కే.బాలాజీ వరప్రసాద్‌లు మాట్లాడుతూ ట్రాఫిక్ చట్టాలపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్స్ వాడకం వల్ల జీవితం విలువ ఏంటో సోదాహరణంగా ఉదాహరణలతో వివరించారు.

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపుపై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ: రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం లెప్రసీ వ్యాధిగ్రస్తులను ఏ విధంగా గుర్తించాలి అనే అంశంపై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు ఉండడం, కనుబొమ్మలు రాలిపోవడం, చెవి తమ్మెల్పైపై బుడిపేలు ఉండడం కను రెప్పలు మూయలేక పోవడం, మొదలైన లక్షణాలు ఉంటాయని, ఇంటింటి సర్వేలో తల నుండి కాలి వ్రేళ్ళ వరకు క్షుణ్ణంగా పరిశీలించి కుష్టువ్యాధి లక్షణాలు గుర్తించాలని కోరారు. వెళ్లిన ప్రతి ఇంటికి చాక్ పీసుతో మార్క్ చేయాలని సూచించారు.

కార్మిక చట్టాల అమలులో నిర్లక్ష్యం వద్దు

విశాలాంధ్ర-ధర్మవరం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు సంబంధించిన 44 చట్టాలను కేవలం నాలుగు కార్మిక కోడ్లుగా కుదిస్తున్నారని కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని కార్మిక చట్టాలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదు అని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. జయ చంద్రారెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆదిశేషు తెలిపారు. సోమవారం ఎన్జీవో హోంలో సిఐటియు, ప్రజాసంఘాల సమావేశం నాకు ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమం సిఐటియు మండల కన్వీనర్ జే.వి రమణ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాల పోరాటాల ఫలితంగా కార్మికులు ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకున్నారని ఈరోజు అధికారంలోకి వస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎనిమిది గంటల పని విధానం కాకుండా 12 గంటల పని విధానాన్ని తీసుకొస్తున్నారని, కార్మికుల పైన పని భారం పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు కేవలం 6000 రూపాయలు, మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు కేవలం 4000 రూపాయలు మాత్రమే వారికి గౌరవ వేతనం పేరుతో అందజేస్తూ వారి కుటుంబాలు అనేక రకాల ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. అంగన్వాడీలకు, ఆశా వర్కర్లకు, మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు కనీస వేతనం అమలు చేసే విధంగా ఐక్య ఉద్యమాల ద్వారా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్ టి.అయూబ్ ఖాన్ , ఎల్.ఆదినారాయణ, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొగ్గు నాగరాజు పట్టణ కార్యదర్శి జయచంద్ర, దస్తగిరి శ్రీనివాసులు, అంగనవాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సరస్వతి ప్రభుత్వ పాఠశాల ఆయాల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం : పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డీఎఫ్ఓ చక్రపాణి, సర్పంచ్ నాగలక్ష్మి రాజు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. తెరు కూడలిలో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఈఓఆర్‌డి అశోక్ కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాదిక్ భాష, మండల కన్వీనర్ మల్లిరెడ్డి, మాజీ సర్పంచ్ సాకే యశోద, జనసేన టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, కూటమి నాయకులు ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బికేస్‌లో స్వచ్ఛ దివస్ ...

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: బుక్కరాయసముద్రం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో, ఎమ్మార్వో, ప్రభుత్వ వైద్యశాల, మండల వ్యవసాయ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లతో పాటు మిగతా ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివష్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా విభాగాల అధిపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీపీ దాసరి సునీత, బుల్లె నారాయణస్వామి, ఎంపీడీవో సల్మాన్ రాజ్, మేజర్ పంచాయతీ సర్పంచ్ పార్వతి, డిడిఓ సదాశివ, అధికారులు చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. అధికారులు, ప్రజలు సచివాలయం సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల పరిశుభ్రత ఉండేలా చూసుకోవాలని తెలిపారు.

ఎన్‌టీఆర్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-పామిడి: టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. పామిడిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పామిడి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ ప్రభాకర్ చౌదరి బొల్లు శ్రీనివాసులు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, జింకల సంజీవ్ కుమార్, బొమ్మ మోహన్, మండ్ల శ్రీనివాసులు, వడ్డే శివకుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, బాలరాజు, సుంకప్ప, హమాలి గోపాల్, కుమార్ పాల్గొన్నారు.

కూడేరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర-కూడేరు : కూడేరులో శనివారం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి.వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు అందరు పాల్గొన్నారు.

గుత్తిలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలో మస్రో సత్రం సమీపంలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద 29వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దివంగత ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు తెలుగు ప్రజల్లో గుర్తుండిపోయాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎం భాష, కేశవనాయుడు, పదవ బ్లాక్ ఇన్చార్జి పిల్లెల్లి కృష్ణయ్య, నారాయణ స్వామి, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కృష్ణ, సూర్య వాటర్ సూరి పాల్గొన్నారు.

తెలుగు ప్రజలకు స్ఫూర్తి ప్రధాత ఎన్టీఆర్

విశాలాంధ్ర-బెలుగుప్ప: తెలుగు ప్రజలకు స్ఫూర్తి ప్రధాత, వారి సంక్షేమం కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసిన ఘనత కేవలం నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారికే దక్కిందని, నేడు అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని సీనియర్ టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. గత ఐదేళ్లలో విశాఖ ఉక్కు మూతపడేలా చేశారని కానీ మన ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించి నేడు విశాఖ ఉక్కు పరిశ్రమకు 11,400 కోట్లు ఆర్థిక సాయం తీసుకువచ్చారని అందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలపాలన

సమాచార హక్కు చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-అగళి : స్థానిక గ్రామసచివాలయంలోని రైతులకు శనివారం వ్యవసాధికారుల ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల పైన, రైతులకు లబ్ధి కూర్చే విషయం పైనా సమాచార హక్కు చట్టం కాల పరిమితిలో, సదరు అర్జీకి సంబంధించిన సమాచారము తదితర అంశాల పైన రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పట్టాలివ్వాలని తహసీల్దార్‌కు ఎస్టీల వినతి

విశాలాంధ్ర-యాడికి: నిరుపేదలపై మాకు న్యాయం చేయండి అంటూ వెంగమ నాయుడు కాలనీలో నివాసం ఉంటున్న ఎస్టీ కులానికి చెందిన కొందరు తహసిల్దార్ ప్రతాపరెడ్డికి వినతి పత్రం అందజేశారు. గత కొన్నేళ్లుగా వెంగమ నాయుడు కాలనీలో గుడిసెలు వేసుకుని బతుకు బండిని సాగిస్తున్నాము, 2018 లో సర్వే నెం. 451 లో విధుల్లో ఉన్న అప్పటి తహసిల్దార్, సర్వేయర్లు లేఔట్ వేసి మాకు ప్లాట్లు కూడా చూపించారు. కూలీ, నాలీ పనులు చేసుకుంటున్న మేము ఎట్లనో కష్టపడి అప్పులు చేసి ఇల్లు కట్టుకున్నామన్నారు. అయితే కొందరు 2007లో అప్పటి సర్వేయర్ తో కలిసి ఇనాం భూమిలోని పాత పాసు పుస్తకంలో ఉన్న తహసిల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి, పాసు పుస్తకాలు సృష్టించి, ఆన్ లైన్‌లో నమోదు చేయించుకుని రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ డివిజన్ కాని, డి ఫామ్ లేని అనుభవంలో కూడా లేని దేవుని ఇనాం మాన్యాలు ఏ విధంగా రిజిస్టర్ చేస్తారని అడిగారు. వాటిని పరిశీలించి వాటి రిజిస్ట్రేషన్ ను రద్దు చేసి మాకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో మహేష్ కుమార్, నాగభూషణం, మల్లికార్జున ఉన్నారు.

విద్యుత్ తీగలను తొలగించండి...

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని రత్నగిరి ఉజ్జనిపురం రోడ్డు మార్గం ప్రక్కన కంప చెట్లకు విద్యుత్ తీగలు అనుకొని ఉన్నాయి ఇవి భూమికి అతి సమీపంలో ఉండడంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని విద్యుత్ అధికారులు వెంటనే తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు..

ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

విశాలాంధ్ర-చిలమత్తూరు: టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి శనివారం స్థానిక బస్టాండ్ ఆవరణంలో కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు రాజకీయాలతోపాటు దేశ రాజకీయాలపైన ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారని, సినిమాల్లో ఎవరికీ సాధ్యం కానీ రికార్డులు రాజకీయాల్లో అతి తక్కువ సమయంలో పెను సంచలనమే సృష్టించారని కొనియాడారు.

కనుల పండుగగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం...



విశాలాంధ్ర-పుట్టపర్తి: ప్రశాంతి నిలయంలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో శనివారం శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవాన్ని టీటీడీ వేద పండితులు వైభవంగా నిర్వహించగా భారీగా భక్తులు తరలివచ్చారు. ప్రశాంతి నిలయంలో గోవింద నామస్మరణ మారుమ్రోగింది. సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలి రావడంతో కోలాహలం నెలకొంది. కన్నుల పండుగలా జరిగిన కళ్యాణోత్సవాన్ని తిలకించిన జనం శ్రీనివాసుని నామస్మరణలో మునిగిపోయారు. కళ్యాణోత్సవం తిలకించడానికి సత్యసాయి జిల్లా, తిరుపతి జిల్లా నుంచి భారీగా తరలిరావడంతో ప్రశాంతి నిలయం గోవింద నామస్మరణతో పులకించింది. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు రాకుండా సత్యసాయి ట్రస్ట్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

గ్రామాల్లో పౌరాణిక నాటకాలు ప్రదర్శన

విశాలాంధ్ర-కూడేరు: మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి సూచనల మేరకు, ఎంఎం హళ్లి గ్రామంలో కూడేరు మండలంలోని పౌరాణిక నాటక కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఆణిముత్యములు, పానుపు శీను, చింతామణి, రామాంజనేయ యుద్ధం, సుభద్ర రాయబారం, గయోపాఖ్యానం, సత్య హరిచంద్ర వారణాసి అను ఆణిముత్యముల పౌరాణిక నాటకములు ప్రదర్శించారు, నాటకాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి, కమ్మూరు గ్రామంలో భక్త చింతామణి, లక్ష్మీనరసింహస్వామి నాట్యమండలి వారిచే శ్రీ సాయి నాట్య కళా సమితి అద్దంకి శ్రీనివాస్ రావు గ్రూప్ వారిచే భక్త చింతామణి నాటకం కమ్మూరు గ్రామంలో భక్త చింతామణి నాటకగొప్పగా ప్రదర్శించారు, కూడేరు డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు పూజారి రాజు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన వైసిపి నాయకులు

విశాలాంధ్ర-శెట్టూరు: గత రాత్రి మున్సిపాలిటీ పరిధిలోని గుబనపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో శెట్టూరు మండలం, లక్ష్మంపల్లి గ్రామానికి చెందిన తాహిర్, ఫరూక్‌లు మృతిచెందగా విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైసీపీ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. దహన సంస్కారాలకు రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మంజునాథ్, బోయ తిప్పే స్వామి, ఎమ్మెస్ రాయుడు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్లు దొడగట్ట నారాయణ నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షుడు వేముల గిరిబాబు పాల్గొన్నారు.

తెలుగోడి సత్తా చాటిన ఎన్టీఆర్

విశాలాంధ్ర - నార్పల : నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా నార్పల మండలం టీడీపీ కార్యాలయం ఆవరణలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ రాజకీయ రంగంలో ఎన్నో సంచలనాలు సృష్టించి, ఢిల్లీలో కూడా తెలుగువారి సత్తా చూపించిన ఘనుడు అన్న ఎన్టీఆర్ అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంగ అధ్యక్షులు ఆలం నాగర్జున నాయుడు, మండల అధ్యక్షులు ఎర్రినాగప్ప,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తలారి కుళ్లాయప్ప, క్లస్టర్ ఇంచార్జ్ లక్ష్మి నారాయణ, తెలుగుయువత చంద్రబాబు, మాజీ జడ్పీటీసీ జాఫర్, యూనిట్ ఇంచార్జ్‌లు, మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్..

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: పట్టణంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని మునిసిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మునిసిపల్ చైర్ పర్సన్ పొరాళ్ళు శిల్ప, హాజరయ్యారు. వినాయక కూడలిలో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ చేశారు. అనంతపురం రోడ్డు ఆర్టీవో కార్యాలయం ఆంజనేయస్వామి గుడి నుండి స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రక్కన, పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వార్డు కౌన్సిలర్లు గౌని లావణ్య, శారద, మునిసిపల్ అధికారులు, డిఎల్‌డివో , మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వార్డు ఇన్‌చార్జులు భీమనపల్లి దివాకర్, రామాంజనేయులు, బషీర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.